ఎంపి అవినాష్‌రెడ్డికి మళ్లీ సిబిఐ నోటీసులు

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డిహత్య కేసుకు సంబంధించి విచారణలకు హాజరుకావాలని కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఆయన తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డికి సిబిఐ అధికారులు ఆదివారం రాత్రి నోటీసులు అందజేశారు. వైఎస్ అవినాష్‌రెడ్డిని ఈ నెల పదిన హైదరాబాద్‌లోని సిబిఐ కార్యాలయానికి, వైఎస్ భాస్కర్‌రెడ్డిని 12న కడప సబ్ జైల్‌లోని అతిథి గృహంలో విచారణకు హాజరు కావాలని పేర్కొంది. ఇంతకు ముందే వీరిద్దరినీ సోమవారం హాజరుకావాలని నాల్గోవ తేదీన నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలు ఉండడంతో హాజరుకాలేమని తెలపడంతో పదిన విచారణకు రావాలని సిబిఐ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో వేంపల్లిలో జరిగిన ఓ సమావేశంలో అవినాష్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. వివేకానందరెడ్డి హత్య కేసులో సిబిఐ నోటీసులు ఇచ్చిన ప్రకారం ఈ నెల పదిన హైదరాబాద్‌లోని సిబిఐ ఎదుట హాజరు అవుతానని చెప్పారు.

పోలీసుల అదుపులో స్వాతిపై దాడి చేసిన నిందితులు

మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు నిందితునిగా ఉన్న ఉమా శంకర్‌రెడ్డి భార్య స్వాతిపై దాడి చేసిన కొమ్మా పరమేశ్వరరెడ్డి, ఆయన కుమారుడు సునీల్ కుమార్‌రెడ్డిలను సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రెండు రోజుల క్రితం పరమేశ్వరరెడ్డి తనపై దాడి చేశారని ఆదివారం పోలీసులకు స్వాతి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో వీరిద్దరినీ పోలీసులు అదుపులోకి తీసుకొని పులివెందుల ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించినట్లు సమాచారం.

7 ఎమ్మెల్యే కోటా

ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్

- 6 నుంచి 13 వరకు నామినేషన్లు
- 23న ఎన్నికలు, అదేరోజు కౌంటింగ్
- ఎన్నికల రిటర్నింగ్ అధికారి పివి సుబ్బారెడ్డి

ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి పివి సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర శాసనమండలిలో ఈ నెలాఖరుకు ఖాళీ అవుతున్న 7 ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థుల ఎంపికకు సంబంధించి రాష్ట్ర శాసనమండలి సంయుక్త కార్యదర్శి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పివి సుబ్బారెడ్డి సోమవారం ఫారం-1 ద్వారా ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. శాసనమండలి సభ్యులు చల్లా భగీరథరెడ్డి పదవీ కాలం గత నవంబరు 2వ తేదీతో పూర్తి కాగా, నారా లోకేష్, పోతుల సునీత, బచ్చుల అర్జునుడు, దొక్కా మాణిక్య వరప్రసాద్, పెనుమత్స వరాహ వెంకట సూర్యనారాయణరాజు, గంగుల ప్రభాకర్‌రెడ్డి పదవీకాలం ఈ నెల 29తో ముగియనుంది.

ఈ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖాళీల భర్తీకి కేంద్ర ఎన్నికల సంఘం గత నెల 27న ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. ఇందుకు సంబంధించిన ఎన్నికల ప్రకటనను ఎన్నికల రిటర్నింగ్ అధికారి పివి సుబ్బారెడ్డి ప్రకటించారు. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నామినేషన్ వేయాలనుకునే అభ్యర్థులు నామినేషన్ ఫారాలను అభ్యర్థులు స్వయంగా కానీ, వారి ప్రతిపాదకుడు కానీ రాష్ట్ర సచివాలయంలోని శాసనసభా భవనంలో రిటర్నింగ్ అధికారిగా ఉన్న తన వద్ద కానీ, లేనిపక్షంలో సహాయ రిటర్నింగ్ అధికారి లేక, శాసనమండలి ఉప కార్యదర్శి వద్ద కానీ సమర్పించవచ్చని తెలిపారు.

ఈ నెల 6 నుంచి 13వ తేదీ వరకు సెలవు దినాలు మినహా మిగతా పనిదినాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు సుబ్బారెడ్డి తెలిపారు. నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పొందచ్చని పేర్కొన్నారు. 14న ఉదయం 11 గంటలకు అసెంబ్లీ భవనంలో నామినేషన్లు పరిశీలన ఉంటుందని, 16న మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను ఉపసంహరించుకోవాలనుకునే వారు అభ్యర్థిత్వ ఉప సంహరణ నోటీసును అభ్యర్థి లేదా వారి ప్రతిపాదకుడు లేదా రాత పూర్వకంగా అందించేందుకు అధికారం పొందిన వారి ఎన్నిక ఏజెంటు కానీ రిటర్నింగ్ అధికారి లేదా సహాయ రిటర్నింగ్ అధికారికి అందజేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు పోటీ ఉన్న పక్షంలో ఈ నెల 23న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అసెంబ్లీ భవనంలో పోలింగ్ జరగనుందని సుబ్బారెడ్డి తెలిపారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే అదేరోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు ఉంటుందని పేర్కొన్నారు.

బడ్జెట్‌కు తుది మెరుగులు

- రూ.2.95 లక్షల కోట్లకు చేరుకునే అవకాశం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

వార్షిక బడ్జెట్‌కు తుది మెరుగులు దిద్దే కసరత్తు జరుగుతోంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌కు ఇప్పటికే మెరుగులు దిద్దగా, దానికి తుది రూపునిచ్చేందుకు ముఖ్యమంత్రి వద్దకు బడ్జెట్ ఫైలు పంపించేందుకు కూడా ఆర్థికశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. స్వల్పంగా మార్పులు, చేర్పులకు కూడా ముఖ్యమంత్రి సూచనలు చేసే అవకాశాలున్నాయని అధికారులు అంటున్నారు.మొత్తమ్మీద ఈసారి బడ్జెట్ రూ.2.95 లక్షల కోట్ల వరకు చేరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సంబంధించిన బడ్జెట్‌ను ప్రాథమికంగా సిద్ధంచేసి ముఖ్యమంత్రి పేషీకి అందించినట్లు తెలిసింది. అక్కడ దీనిని అధ్యయనం చేసి తుది బడ్జెట్ అంకెల కోసం ముఖ్యమంత్రికి సమర్పిస్తారని సమాచారం. రెవెన్యూ వ్యయమే కీలకంగా ఉంటున్న ఈ బడ్జెట్‌లో గతం కన్నా ఎక్కువగానే సంక్షేమ పథకాలకు కేటాయింపులు చేస్తున్నట్లు తెలిసింది. గతేడాది మొత్తం రూ.2.56 లక్షల కోట్ల బడ్జెట్‌లో ఒక్క రెవెన్యూ వ్యయానికే రూ.2.08 లక్షల కోట్ల వరకు కేటాయింపులు చేశారు. ఆదే వచ్చే బడ్జెట్‌లో రూ.2.38 లక్షల కోట్ల వరకు కేటాయింపులు ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు. ఈ కేటాయింపులపైనే ముఖ్యమంత్రి మరోసారి అధికారులతో చర్చించి తుది అంకెలను ఖరారు చేసే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. సంక్షేమ పథకాల అమలులో లబ్ధిదారుల సంఖ్యపై కోతలు పడుతున్నట్లు వస్తున్న విమర్శలపైనా ఆర్థికశాఖ, ముఖ్యమంత్రి కార్యాలయాలు దృష్టి సారిస్తున్నట్లు తెలిసింది. ఎన్నికల బడ్జెట్ కావడంతో ప్రజల నుంచి విమర్శలు పెరగకుండా చూసేందుకు చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఆర్థికశాఖ అధికారులకు సూచనలు వెళ్లినట్లు తెలిసింది. లబ్ధిదారుల సంఖ్య, వారికి కేటాయించే నిధుల్లో భారీగా అంతరం లేకుండా బడ్జెట్‌కు తుది మెరుగులు దిద్దాలని కూడా సూచనలు వెళ్లినట్లు తెలిసింది. మొత్తం ప్రక్రియను 15వ తేదీలోగా పూర్తి చేయాలని నిర్ణయించడం గమనార్హం.

ధర్నా చౌక్‌వద్ద ఆందోళన చేస్తున్న రైతు, కౌలు రైతులు, నాయకులు

ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ధర్నా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కళ్లలో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మచిలీపట్నం కలెక్టరేట్ ధర్నా చౌక్‌వద్ద సోమవారం ధర్నా జరిగింది. ఎపి రైతు, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లాలోని ఘంటసాల, పమిడిముక్కల మండలాల రైతు, కౌలు రైతులు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు మాట్లాడుతూ.. టార్గెట్ పూర్తయిందన్న పేరుతో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వం నిలిపివేయడం దారుణమన్నారు. జిల్లాలో అనేక ప్రాంతాల్లో ధాన్యం కళ్లాలోనే ఉందని, ప్రభుత్వం కొనుగోలు ప్రక్రియ నిలిపివేశారని, వెంటనే ప్రభుత్వం స్పందించి ఆర్‌బికెల ద్వారా కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు మాట్లాడుతూ.. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల అన్నదాతలు తీవ్రంగా నష్టోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ జిల్లాలో 30 శాతం ధాన్యం కుప్పల పైనే ఉందని తెలిపారు. అనంతరం స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

అనంతపురంలో ఉద్రిక్తత

- రాళ్లు రువ్వుకున్న టిడిపి, వైసిపి అనుయాయులు
- సోషల్ మీడియా పోస్టులతో మొదలైన వివాదం

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్

వైసిపి, టిడిపి నేతల పరస్పర దాడులతో అనంతపురం జిల్లా కేంద్రం ఉద్రిక్తంగా మారింది. సోషల్ మీడియా వేదిక ద్వారా మొదలైన వివాదం ఒకరిపై ఒకరు భౌతిక దాడులు చేసుకునేంత వరకూ వెళ్లింది. సోమవారం ఉదయం టవర్ క్లాక్ వద్ద చోటు చేసుకున్న ఈ దాడుల ఘటనతో ఒక్కసారిగా ఆ ప్రాంతం ఉద్రిక్తంగా మారింది. ఈ దాడిలో ఓ కానిస్టేబుల్, టిడిపి కార్యకర్తకు గాయాలయ్యాయి. మాజీ మంత్రి పరిటాల రవీంద్ర, టిడిపి యువ నాయకుడు పరిటాల శ్రీరామ్‌లను విమర్శిస్తూ గుంటూరుకు చెందిన వైసిపి సోషల్ మీడియా కార్యకర్త హరికృష్ణారెడ్డి తన ఫేస్‌బుక్‌లో రెండు రోజుల క్రితం ఓ పోస్టును పెట్టారు. దీనికి ప్రతిగా టిడిపి కార్యకర్తలు సైతం ఆయనను విమర్శిస్తూ పోస్టులు పెట్టారు. పరిటాల కుటుంబం అవినీతి, హత్యా రాజకీయాలను రాప్తాడు, అనంతపురంలోనే వివరిస్తానంటూ హరికృష్ణారెడ్డి మరో పోస్టు పెట్టారు. సోమవారం ఉదయం తాను అనంతపురం వస్తానని ఓ వీడియో సందేశాన్నిచ్చారు. ఈ మేరకు ఆయన సోమవారం రాప్తాడు నియోజకవర్గానికి వచ్చారు. తాను వైసిపి కార్యాలయం వద్ద ఉన్నానని తనతో మాట్లాడే వారు ఎవరైనా ఉంటే రావొచ్చని సోషల్ మీడియా ద్వారా సవాల్ విసిరారు. అనంతరం అక్కడి నుంచి వైసిపి మద్దతుదారులతో కలిసి అనంతపురం టవర్‌క్లాక్ వద్దకు ఆయన వెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి మద్దతుదారులు, పరిటాల అభిమానులు పెద్దఎత్తున అక్కడికి చేరుకున్నారు. టిడిపి, వైసిపి నాయకులు ఎదురెదురుపడడంతో ఒకరిపై ఒకరు రాళ్లు విసురుకున్నారు. ఈ ఘటనలో ఓ కానిస్టేబుల్‌కు టిడిపి కార్యకర్తకు రాళ్లు తగిలి తలకు బలమైన గాయాలయ్యాయి. అప్పటికే అక్కడికి చేరుకున్న పోలీసులు ఇరుగ్రూపులను చెదరగొట్టారు. గుంటూరు నుంచి వచ్చిన హరికృష్ణారెడ్డిని బలవంతంగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. టిడిపి మద్దతుదారులనూ అరెస్టు చేశారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి ఉద్రిక్తతకు కారణమైన వారిపై కేసులు నమోదు చేసి విచారణ చేపడతామని పోలీసులు తెలిపారు.

రాళ్లదాడిలో గాయపడిన కానిస్టేబుల్

హరికృష్ణను అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు

ప్రతి నెలా ఒక పరిశ్రమైనా వచ్చేలా చూస్తాం

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్

మీడియాతో మాట్లాడుతున్న అమర్‌నాథ్

ప్రజాశక్తి - సీతమ్మధార (విశాఖపట్నం)

ప్రతి నెలా కనీసం ఒక పరిశ్రమైనా వచ్చేలా చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. విశాఖ సీతమ్మధార లోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లోని సహజ వనరుల గురించి ఐయటి ప్రపంచానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. ఇటీవల విశాఖలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో సిఎం జగన్మోహన్‌రెడ్డి బ్రాండ్ కనిపించిందని, దేశమంతా ఈ సమ్మిట్ గురించే చర్చించుకుంటోందని పేర్కొన్నారు. ఈ సమ్మిట్ వల్ల రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన 352 ఎంఒయులు, తద్వారా ఆరు లక్షలకుపైగా ఉద్యోగాలు కల్పించే దిశగా అడుగులు పడ్డాయని చెప్పారు. దేశంలోని మూడు కీలక కారిడార్లు ఎపి మీదుగా సాగడం మంచి పరిణామమన్నారు. దేశంలోనే అధిక వనరులు ఉన్న జిల్లా విశాఖ అని పేర్కొన్నారు. ఇప్పటికే సుమారు 40 వేల ఎకరాలు స్థలాన్ని పరిశ్రమల కోసం సిద్ధంగా ఉంచామన్నారు. పారిశ్రామికవేత్తలు కోరుకునే వివాద రహిత స్థలం, నిరంతర విద్యుత్, నీటి సరఫరా ఎపిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కొన్ని రాష్ట్రాల్లో కొన్ని అంశాలకే ప్రాధాన్యత ఉంటే ఎపిలో మాత్రం 14 రంగాల్లో పెట్టుబడులకు అనువైన పరిస్థితి వుందని చెప్పారు. రెన్యువబుల్ ఎనర్జీలో పెట్టుబడులు పుష్కలంగా వచ్చాయన్నారు. వెబ్‌సైట్ ద్వారా ఎవరైనా పెట్టుబడులకు ముందుకు రావొచ్చని తెలిపారు. పెట్టుబడుల సదస్సు చూసిన తర్వాతైనా ప్రతిపక్ష పార్టీలో మార్పు వస్తుందని ఆశిస్తున్నానన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు కూడా విండ్ లేదంటే సోలార్ పవర్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. త్వరలోనే మచిలీపట్నం, భావనపాడు పోర్టుల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామన్నారు. ఐటి రంగంలో రూ.35 వేల కోట్ల విలువైన ఒప్పందాలు జరిగాయని చెప్పారు. కార్యక్రమంలో వైసిపి ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త కెకె రాజు పాల్గొన్నారు.

RELIANCE HOME FINANCE LIMITED
రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్., 3వ అంతస్తు ప్రవ అపార్ట్, వింగ్ నం.6-3-248కి/1, సర్వే నం, రోడ్ నం.1, బంజారా హిల్స్, హైదరాబాద్ 500034.
రిజిస్టర్డ్ ఆఫీస్: రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, రూబీ టవర్, 11వ అంతస్తు, ఉత్తరం పదమర వింగ్, ప్లాట్ నం.29, జి.కె. సావంత్ మార్గ్, దాదర్, ముంబై-400028.

(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(2) (ప్రకారం) స్వాధీనత ప్రకటన

ఎవరైతే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్ 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13 (12) క్రింద నదరు అధికారాలను ఆధ్యాయనం చేస్తూ రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిని దిగువ సంతకందారుడు దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను పిలుస్తూ నదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెనని డిమాండ్ నోటీసులు జారీ చేయబడినాయి.

రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల మొత్తాన్ని తిరిగిచెల్లించలకు విఫలం చెందినారు, రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమేమనగా దిగువ పేర్కొన్న తేదీల మీద నదరు నియమాల యొక్క రూల్ 3తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి అధికారాయం ఆధ్యాయం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకోవడమైనది.

ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపవలసిన వారు రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క చార్జిలు లోబడి ఉండవలెను.

1. రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు: 1. రాగంది వెంకట రెడ్డి, చిరునామా: ఫ్లాట్ నం.406, శ్రీ నిలయం అపార్ట్‌మెంట్స్, అరవింద బైపాస్ అరవింద బైపాస్ తాడేపల్లి గుంటూరు-522501.
2. రాగంది శ్రీకాంత్ రెడ్డి, చిరునామా: డో.నం.76-1-8/1, ఎపిహెచ్‌బి కా.నం.2-180, మూల్యాంకనం నం.380, డో.నం.68/1, కుంచనపల్లి, తాడేపల్లి మండలం, గుంటూరు-522501.

డిమాండ్ నోటీసు/ప్రచురణ యొక్క తేది	స్వాధీనత తేది	డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.లో)
15.12.2022	06.03.2023	13 డిసెంబర్, 2022 నాటికి బకాయి రూ.17,12,020/- (పదిహేను లక్షల పన్నెండు వేల ఇరవై రూపాయలు మాత్రమే)

ఆస్తి వివరణ: మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఇంటి నం.2-180, మూల్యాంకనం నం.380, డో.నం.68/1, కుంచనపల్లి, తాడేపల్లి మండలం, గుంటూరు-522501.

తేది: 06.03.2023, ప్రదేశం: విజయవాడ మరియు గుంటూరు.
శ్రీ. కొవాండ రామలు ఎ., అధీకృత అధికారి, రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.

రాష్ట్రానికి గుడ్‌బై చెబుతున్న పరిశ్రమలు

- ఫేక్ కంపెనీలతో భూములు కాజేసే కుట్ర
- యువగళం యాత్రలో నారా లోకేష్

కొర్లకుంట పట్టికాద గ్రామస్తులతో మాట్లాడుతున్న లోకేష్

ప్రజాశక్తి-పీలేరు (అన్నమయ్య జిల్లా)

'ప్రభుత్వం, వైసిపి ప్రజా ప్రతినిధులు అనుసరిస్తోన్న విధానాలతో పరిశ్రమల యాజమాన్యాలు, కంపెనీలు ఈ రాష్ట్రాన్ని వీడేందుకు సిద్ధమయ్యాయి. ఈ రాష్ట్రానికి గుడ్ బై చెప్పి పక్క రాష్ట్రాలకు వలస పోతున్నాయి. ఫలితంగా యువత ఉపాధి కోల్పోతోంది' అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్ర 36వ రోజు సందర్భంగా సోమవారం పీలేరు మండలం వేపులబయలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మూడు శాతం ఉన్న నిరుద్యోగ సమస్యను నేడు 13.5 శాతానికి పెంచిన ఘనత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్- 2023లో ఒక్క అంతర్జాతీయ సంస్థ కూడా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రాలేదని విమర్శించారు. కడప జిల్లాలో జగన్మోహన్‌రెడ్డి తన బినామీ కంపెనీ ఇండోసోల్ కంపెనీకి 25 వేల ఎకరాల భూమిని అప్పగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు రద్దు చేసిన ఘనత కూడా జగన్మోహన్ రెడ్డిదేనని విమర్శించారు. 2024 ఎన్నికల తర్వాత టిడిపి అధికారంలోకి వస్తుందని, యువతకు ఉపాధి కల్పించేందుకు తాము పరిశ్రమలను తిరిగి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఆగిన పేదల సంక్షేమ కార్యక్రమాలను కూడా పునర్ ప్రారంభిస్తామని భరోసా ఇచ్చారు. సమావేశంలో ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చల్లా రామచంద్రా రెడ్డి, మాజీ మంత్రి ఎస్.అమర్నాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ నరేంద్ర పాల్గొన్నారు. యాత్ర వేకులబయలు ,శివాపురం, తిమ్మిరెడ్డిగారిపల్లె మీదుగా కలికిరి ఇందిరమ్మ కాలనీ వరకూ చేరుకుంది. మంగళవారం ఇందిరమ్మ కాలనీ నుంచి యాత్ర ప్రారంభం కానుంది.

వైసిపి గెలవని చోట జగన్ పోటీ చేయగలరా?

కంచుకోటలో గెలిచి గొప్పలు చెప్పడం కాదని.. వైసిపి గెలవని చోట పోటీ చేసి గెలిచే సత్తా జగన్‌కు ఉందా? అని లోకేశ్ సవాల్ విసిరారు. 175 సీట్లు వస్తాయనుకుంటే పరదాలచాటున సిఎం ఎందుకు దాక్కుని తిరుగుతున్నాడని, తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని బటన్ నొక్కడం ఎందుకు? జిఒ-1 ఎందుకు తెచ్చారని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. టిడిపి, జనసేన కలిసి పోటీచేస్తాయని మేం ఎక్కడైనా చెప్పామా? అప్పటి పరిస్థితులకు అనుగుణంగా మా రాజకీయ వ్యూహాన్ని అమలు చేస్తామని మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు.

ICICI Home Finance
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఐసిఐసిఐ టెక్నోపార్క్ టవర్, అంబేరి -ఘట్కా రోడ్, అంబేరి (ఈస్ట్), ముంబాయి-400059, ఇండియా
శాఖ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2అంతస్తు, 40-10129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మమత గాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010

[రూల్ 8(6)కు నిబంధన చూడు]

స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుతూ ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనఖాపెట్టిన/హార్డ్‌చేసిన స్థిరాస్తిని, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతిన" మరియు "ఏదివైనా ఆధిధంగా" విక్రయించబడునని సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

క్ర.సం	రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీతలు/ హామీదారుల/చట్టబద్ధ వారసుల పేర్లు, లోను ఖాతా సం.	తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అస్సెట్(ల) వివరాలు, ఏవైనా	మొత్తం బకాయిలు	రిజర్వ్ ధర / బయానా మొత్తం	ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం	వేలం తేదీ & సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	చంద్రపాటి వెంకట చంద్రశేఖరరావు (రుణగ్రహీత), రాజ్యలక్ష్మి సుజాత చంద్రపతి (సహ రుణగ్రహీత) వ్యూ ఎ టె బొమ్మైట్ (సహ రుణగ్రహీత) లోను ఖాతా నం. LHVJW00001300931	ఫ్లాట్ నం.30 బ్లాక్ నం.12 కెవెన్యూ వార్డు నం.16 డో.నం.21 19 5 వద్ద మూల్యాంకనం నం.1073235135 పిన్ 520001 ఎస్‌టివన్ నం.03 సింగినగర్ ప్రశాంతి నగర్ ఎన్‌ఎ 21 19 5 విజయవాడ ఆంధ్రప్రదేశ్-520002.	Rs. 44,99,016/- march 03,2023	Rs. 37,53,000/- Rs. 3,75,300/-	March 20,2023 11:00AM-03:00 PM	March 24,2023 02:00PM-03:00 PM

మా వేలం ఎజెన్సీ అక్షన్ టైగర్ వెబ్‌సైట్ (URL Link-https://BestAuctionDeal.com) మీద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును, 23 మార్చి, 2023న సా.5.00 గం.లలోపు వనకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించుటకు తనఖాదారులు/నోటీసు ఇవ్వడమైనది లేకపోతే ఈ సెక్యూర్డ్ అస్సెట్స్ పైన షెడ్యూల్ ప్రకారం విక్రయించబడును.

కాగోరు బిడ్డర్(లు) బయానా (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ చూచుట) ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మమత గాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010 లేదా 23 మార్చి, 2023న సా.04:00 గం.లలోపు దాఖలు చేయాలి. దయచేసి గమనించండి, కాగోరు బిడ్డర్(లు) ఒకవేళ పైన పేర్కొన్న సమయం ప్రకారం వారి ఆఫర్ దాఖలు చేయనట్లయితే అప్పుడు బిందర్ దాఖ్యుమెంట్ యొక్క సంతకంచేసిన కాపీ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మమత గాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010 లేదా 23 మార్చి, 2023న సా.05:00 గం.లలోపు దాఖలు చేయాలి. ఎమర్డ్ డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-అక్షన్" పేరిట ఎవైనా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి విజయవాడ వద్ద చెల్లించాలి.

తదితికి సంబంధించిన ఏవైనా తదుపరి వివరణలకు, వేలం నియమాలు మరియు షరతులు లేదా బిందర్ దాఖలు, 7021072869 మీద ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను దయచేసి సంప్రదించండి.

అధీకృత అధికారి ఎలాంటి కారణం చూపకుండా అన్ని బిడ్‌లు లేదా ఏవైనా తిరస్కారం చేసే హక్కు కలదు. విక్రయం వివరాతక్ష నియమాలు మరియు షరతులు, https://www.icicihfc.com/ దయచేసి చూడండి..

తేది: 07 మార్చి, 2